CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


విశాఖపట్నం | సంపుటి : 3 | సంచిక : 16 | ఎడిటర్ : వై. కనకరాజు | 2009 ఏప్రిల్ 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.

*ప్రియమైన దేవునివారలారా!*

దేవత్వాన్ని గూర్చి లోకాన అనేక తర్కానితర్కాలను మనం వింటుంటాం. దేవుని ఉనికిని గూర్చి ఒకొక్కరు ఒకోలా చెబుతుంటారు. ఎవరి సిద్ధాంతాలను వారు ఆచరిస్తూ వాటిని అనేకులకు బోధిస్తుంటారు. ఎవరేమి బోధించినా... అత్యధిక శాతం వారు మాత్రం తమపాపాలు పోవాలంటే దేవునికి బలి ఇవ్వాలనే నమ్మిక గలవారిగానే కనబడ్డారు. తమ తమ స్తోమతలను బట్టి పక్షులనుండి జంతువుల వరకు అనేకరకాల జీవులను బలియిస్తుంటారు. ఆయా బలుల ద్వారా అప్పటివరకు తాము చేసిన పాపాలు తుడిచి పెట్టుకుపోతాయనే నమ్ముతారు. దీన్ని గూర్చి లోకంలో గల అనేక గ్రంథాల్లో వ్రాయబడినట్లును చూడగలం. చరిత్రలోను బలులను గూర్చి చదగలం, క్రైస్తవులు దేవుని గ్రంథంగా నమ్మే బైబిల్లోను బలులను గూర్చి వ్రాయబడింది. యేసుక్రీస్తు వారికి పూర్వతరమువారు తమ పాపాలను పొగొట్టుకొనుటకు దేవునికి బలులు అర్పించినట్లు బైబిల్లో గల కొన్ని లేఖనాలు బయల్పరుస్తుంటాయి. లేఖనాల భావము సంపూర్ణంగా గ్రహిస్తే దేవుని ఉద్దేశం అర్ధమై ఎవరికైనా ఆశ్చర్యం కల్గిస్తుంది. లేఖనాలను గ్రహించే క్రైస్తవులు సంభ్రమాశ్చార్యాల్లో మునిగిపోతారనునది నిర్వివాదాంశం. ఎందుకంటే క్రైస్తవుల్లో అనేకులను లేఖన మర్మాలు అర్ధంకానివారిగా ఉండుట చూడగలం. దానిక్కారణం....




మూసబోధలకు అలవాటు పడి లేఖనాలను సంపూర్ణం గా గ్రహించుటకు వారు లేఖనాలను పరిశోధించక పోవుటయేనని గ్రహించగలం. అందుకు తగిన వివరణ ఈ శీర్షికకు అంతగా అవసరం లేదని భావిస్తూ "దేవుని గొర్రె పిల్ల" ను గూర్చి తెలుసుకుంటూ ముందుకు సాగుదామా మరి!

బైబిల్లో యేసుక్రీస్తు వారిని గూర్చి 'దేవుని గొర్రెపిల్ల ' అని వ్రాయబడిన లేఖనాన్ని పైన మీరు చదివారు. దేవునికి గొర్రెపిల్ల అవసరమా? లేక 'దేవుని గొర్రెపిల్ల' ఉందా? ఉంటే ఎందుకుంది? దాంతో దేవుడేమి చేయదలుచుకున్నాడు? యిత్యాది ప్రశ్నలనేకం ఉదయించక మానవు. ఆయా ప్రశ్నలకు సమాధానము బైబిలు ప్రకారం తెల్సుకొంటుంటే... మానవులను తమ పాపాలనుండి విముక్తుల్ని చేయుటకు, వారి మరణాంతరం వారిని తనయొద్దకు తిరిగి చేర్చుకొనుటకు దేవుడింత ప్రణాళికను ఏర్పరచారాయని ఆశ్చర్యంతో హృదయ పూర్వకంగా దేవునికి చేతులు జోడించక మానరు. క్రీస్తుకు పూర్వము దేవుడు ఏర్పరచుకొన్న జనాంగం ఇశ్రాయేలీయులు. వారిలో ప్రవక్తలనేర్పరచి వారిద్వారా కొన్ని విధులను కట్టడలను ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చారని బైబిలు చెబుతుంది. అందులో భాగమే బలియిచ్చుట. నిజంగా దేవుడు బలికోర్తాడా? అంటే కోరలేదనే చెప్పాలి. కాని మానవుల కొరకు అనగా వారి పాపాలను పరిహరించుట కొరకు వారిచే ఆచరింపజేసిందే బలి.అది భవిష్యత్తులో ఏర్పాటు చేసి అమలు పర్చనైయున్న క్రీస్తు శిలువ మరణానికి సాదృశ్యం! అందువలనే యేసుక్రీస్తును గూర్చి బైబిల్లో 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడింది. దేవుడు మానవుల పాప ప్రాయశ్చిత్తార్ధం ఏర్పాటు చేసుకొన్న బలిపశువే అనగా 'దేవుని గొర్రెపిల్ల' యే యేసుక్రీస్తు అని లేఖనాలు చెప్పుటను 'గ్రహించుట' చాలా అవసరం. దేవుడు తనబిడ్డలమైన మనందరి పాపాల ప్రాయశ్చిత్తం కొరకు మనపై తన కృపను వెల్లడిచేసేందుకు ఏర్పరచిందే యేసు శిలువ మరణం. మనల్ని శిక్షించక మన పాపాల్ని యేసుక్రీస్తు మీద వేసి ఆయన్ని శిలువ కప్పగించెనని లేఖనాలు బయల్పరుస్తుంటే మన హృదయాలు ఎంతో సంతోషిస్తూ దేవుని ప్రతిదినం మహిమపరచ బద్దులమై యున్నాము. మన నిమిత్తం అంతటి శిక్షను భరించుటకు యేసుక్రీస్తు తన్ను తాను శిలువకు అప్పగించుకొన్న విధానమూ ఎంతో కీర్తించదగినదిగా, స్తోత్రార్హమైనదిగా ఉన్నది. అందుకు దేవునికి యేసుక్రీస్తుకి స్తోత్రములు. ఎందుకు దేవునికి, యేసుకి మనపై అంత ప్రేమ? అని ఎవరైనా ఆలోచించకతప్పదు. దేవుడు యేసుకే గాక మనందరికి కూడా తండ్రియైన దేవుడు. కాబట్టి దైవాంశతో మానవునిగా లోకాన జన్మించి మనవలే శ్రమ పడిన యేసు దైవమానవుడు. మనకోసం ఎవరైనా ఏదైనా త్యాగం చేయగలరేమోగాని తమ ప్రాణాల్ని ధారబోయలేరన్నది ఎంతైనా నమ్మదగిందే! అందుకు భిన్నంగా యేసు తన సహోదరులమైన మనకోసం తన ప్రాణం పెట్టారు. ఆయన తన శిష్యులకు అదే ఒరవడి నేర్పారు. ఆ శిష్యులు కూడా తమ బ్రతుకు కాలంలో దేవుడు తమచే వ్రాయించిన రచనల్లో అదే వ్రాసారు. ఆయా రచనల సంకలనంతో సంపూర్ణమైన దైవ గ్రంథంగా ప్రతి క్రైస్తవ కుటుంబాలచే కొనియాడ బడుతుంది. కోట్లాదిమంది క్రైస్తవులచే బైబిలు ప్రతిదినం బోధించ బడుతుంది. ప్రపంచంలో అత్యధికంగా ముద్రించ బడుతుంది. అత్యధికంగా అమ్మబడుతున్న పుస్తకాల్లో అగ్రతాంబూలం అందుకొంటుంది. ఇది నిత్యసత్యం.

*(వచ్చే సంచికలో.....)*

ఆ గడియారం ధర రూ.1,10 లక్షలు 2లో...

స్థిర ప్రజ్ఞత కనబర్చిన ఐ.వి. 2లో...


జెకర్యాస్ టానీ ఫోమమ్ జ్ఞాపకార్థ కూడిక 4లో...

ఇస్లాం పేరిట కొందరు ముస్లింలు క్రైస్తవులను గలిబిలి చేయుచున్నారా?! 6లో...

కొంచెం కొత్తగా..... 7లో...

బ్రదర్ అనిల్‌కుమార్ అరెస్టు; బెయిల్‌పై విడుదల! 8లో...

## ప్రచారపర్వంలో చరణ్, అర్జున్






పిఆర్పీ రైలు కదిలింది. కుమారుడు చరణ్, మేనల్లుడు అర్జున్ పాల్గొన్నారు. పీఆర్పీ రైలు ఆగిన ప్రతి చోటా అభిమానులు, నాయకులు అనూహ్యంగా హాజరయ్యారు. ప్రతి స్టేషన్‌ల్లో స్పందన కన్పడింది. పీఆర్పీ రైలు రాకకై ముందునుండే ఎదురుచూపులు చూసారు. అనుకున్నట్లే కార్యక్రమం సక్సెస్ అయింది. ఇక అల్లు అర్జున్ అయితే విశాఖ ప్రాంతంలో రోడ్ షోలో పాల్గొని పార్టీని బలపర్చారని నాయకులు సంతోషించారు. అల్లుఅరవింద్ అనకాపల్లి ఎం.పి.గా పోటిచేస్తున్నారు. చూడాలిమరి. అల్లు అర్జున్ ప్రచారం తండ్రికి ఎంతవరకు ఉపకరిస్తుందో...


## ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో ప్రపంచ దేశాలు ఏకమవ్వాలి: ఒబామా

వాషింగ్టన్: ఉగ్రవాదాన్ని రూపుమాపడానికి ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలని అమెరికా అధ్యక్షుడు ఒబామా పిలుపునిచ్చారు. దీన్ని ఏ దేశమూ ఒంటరిగా ఎదుర్కోలేదన్నారు. ఆర్థిక మాంద్యం, అణ్వాస్త్ర వ్యాప్తి, వాతావరణ మార్పుల వల్ల వచ్చే అనూహ్య సమస్యల పరిష్కారం కోసం అన్ని దేశాలు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ అంతర్జాతీయ సమస్యలను ఎంతటి శక్తివంతమైన దేశమైనా తనకు తానుగా ఎదుర్కోలేదని ఉద్ఘాటించారు. అందుకే అన్ని దేశాలూ కలిసి రావాలన్నారు. ఇతర దేశాలతో కలిసి పనిచేస్తూ ఈ సవాళ్లపై పోరుకు అమెరికా నేతృత్వం వహించగలదని చెప్పారు. వారంపాటు ఐరోపాలో పర్యటించి వచ్చిన అనంతరం ఒబామా తొలిసారిగా ఇంటర్నెట్, రేడియోలలో



ప్రసంగించారు. మాంద్యాన్ని ఎదుర్కోడానికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాలన్నీ ఉమ్మడిగా పటిష్ట చర్యలు తీసుకునేలా చూడడానికి తాను ఇటీవల జీ-20 దేశా నేతలతో భేటీ అయినట్లు చెప్పారు.

## మళ్లీ లెఫ్ట్‌తో మన్మోహన్!



న్యూఢిల్లీ : ఎన్నికల అనంతరం అవసరమైతే మళ్లీ వామపక్షాలతో కలిసి పనిచేయగలమని ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ అన్నారు. ఎడిటర్స్ గిల్డ్ బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. మెజారిటీ రాకుంటే తిరిగి వామపక్షాల మద్దతు తీసుకుంటారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, అభ్యంతరం లేదన్నట్లు చెప్పారు. ఇది వరకు వారితో కలిసి పనిచేశాననీ, పరిస్థితులను బట్టి మళ్లీ ఆ మేరకు నిర్ణయం తీసుకోగలమని అన్నారు. లోగడ వారితో కలిసి పనిచేసినపుడు సంతోషంగానే ఉన్నానన్నారు. అణు ఒప్పందం అమలు విషయమై యుపిఎ ప్రభుత్వం నుంచి వామపక్షాలు వైదొలగిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ విజయానికి క్రైస్తవ సంఘాల పిలుపు

రాష్ట్రంలోని క్రైస్తవుల శ్రేయస్సుకోసం కృషిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఐదు క్రైస్తవ సంఘాలు పిలుపునిచ్చాయి. యునైటెడ్ ఫ్రంట్ ఫర్ దళిత్ క్రిస్టియన్ రైట్స్ ఉపాధ్యక్షుడు ఎం. సాల్మన్‌రాజు, క్రిస్టియన్ మైనారిటీస్ అలయన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఐ.సి. అశోక్‌కుమార్, ఆల్ క్రిస్టియన్ వెల్‌ఫేర్ సెంటర్ ప్రధాన కార్యదర్శి ఎల్. రామాంజనేయులు, ఆల్ ఇండియా కాథలిక్ యూనియన్ స్టీవా గైలేలి జారీ చేసిన ఒక సంయుక్త ప్రకటనలో ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రశంసించారు. వై.యస్.ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలంతా కృషిచేయాలని పిలుపునిచ్చారు.



గెలుపు గుర్రాలు ఎవరో....
తెలియడానికి వ్యవధి నెలరోజులే?!...
గెలుపుపై ఎవరి ధీమా వారిది!
ప్రజల్లో, నేతల్లో ఉత్కంఠ?!

- యేసు ఒక సాధారణ ప్రవక్తేనా?
- త్రిత్వము, త్రియేకదేవుడు అని బైబిల్లోలేని పదాలు వల్లిస్తుంటారెందుకు?
- పంచకాండములు మోషే వ్రాస్తే.... ఆయన మరణాన్ని గూర్చి ఆయనెలా ద్వితీయోపదేశకాండంలో రాసుకుంటాడు? ఇదెలా సాధ్యం?




**ఇటువంటి ప్రశ్నలు మునుపటి సంచికల్లో చాలా ఇవ్వబడ్డాయి, మీరు చదివారు. వాటన్నిటికి ఇకపై జవాబులు వరుసగా క్రైస్తవనాడులో ఏప్రిల్ సంచిక నుండి వస్తాయి.** ***మిస్సవకుండా చదవండి. అనేకులకు తెలియపరచి బలపర్చండి. బైబిల్‌పై మీకేసందేహమున్నా మాకు వ్రాయండి.***

| మీరు ప్రశ్నాజవాబులు పంపాల్సిన చిరునామా : | Y.KANAKA RAJU, POST BOX - 1635, AKKAYYAPALEM, VISAKHA-530 016 |
|---|---|

# స్థితప్రజ్ఞత కనబరుస్తున్న అధికారులు


ఎన్నికల అధికారి ఐ.వి. సుబ్బారావు


డిజిపి మహంతి

ఎన్నికలు! రాష్ట్రవ్యాప్తంగా అందరిలో ఉత్కంఠ కల్గిస్తున్నాయనుటలో సందేహం లేదు. అధికార్లపై అనేక విధాలా వత్తిడులు వస్తాయి. రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ఐ.వి. సుబ్బారావు అందుకు భిన్నంగా సజావుగా ఎన్నికలు జరిపిస్తారన్న నమ్మకం అన్ని పార్టీల్లోను వ్యక్తమౌతుంది. అవసరానికి తదనుగుణంగా స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మిగతా అధికార్లను నడిపిస్తూ తన ప్రత్యేకతను ఆయన చాటుకున్నారు. ఎన్నికలు సజావుగా సాగుతాయన్న నమ్మకాన్ని ఎన్నికల ప్రధాన అధికారి ఐ.వి. సుబ్బారావు, డిజిపి మహంతిలు రాష్ట్ర ప్రజలకు కల్గించారనుట నిర్వివాదాంశం. ఎన్నికల వేళ ఎక్కడ ఎటువంటి విపత్కర పరిస్థితి ఏర్పడిన వెంటనే స్పందించి చక్కదిద్దుట ఎన్నికల అధికారి ఐ.వి. సుబ్బారావుకే చెల్లు. ఈ విషయంలో పాలక పక్షమే కాదుగాని ప్రతి పక్షాలూ ఆయనకు కితాబిస్తున్నాయి. ఇక ప్రజల్లోనైతే ప్రత్యేకంగా ఆయన్ను గూర్చే చర్చించుకొంటూ అభినందించుట కన్పడుతుంది. ఇటు రాజకీయుల, అటు ప్రజల ఆమోదం పొంది ఆశ్చర్యకర రీతిలో ఎన్నికలు నిర్వహిస్తున్న అధికారి ఐ.వి. సుబ్బరావు రాబోయే తరం వారికి ఓ చక్కని మార్గం చూపారనే ప్రసంశలే ఎక్కువగా విన్పడుతున్నాయి. పోలీసులైతే డిజిపి మహంతి నిష్పక్ష పాత వైఖరి వలన ఇన్నాళ్లకు మేం సక్రమంగా మావిధి మేం నిర్వర్తించగలుగుతున్నామని అనేక ప్రాంతాల్లో సంతోషంగా చెప్పుకుంటున్నారు. అటువంటి ఆఫీసర్ల ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా ఎందుకు సాగవు? అని ఎదురు ప్రశ్నించు వారే అధికం.నిజమే కదా! ఎన్నికల తరుణాన కట్టలకొద్ది డబ్బులు సీజ్ చేయుట ఎప్పుడైన విన్నామా? అది వారికే చెల్లింది. ఎన్నికల తర్వాత కూడా కొత్తగా వచ్చే ప్రభుత్వం పరిపాలనలో అటువంటి ఆఫీసర్లకు, వారి రాజ్యాంగ బద్ధమైన భావాలకు తమ వంతు సహకారం అందిస్తే రాష్ట్రానికెంతో మేలని మేధావులెందరో అభిప్రాయపడుతున్నారు.

# కుటుంబపాలనంటారన్న భయమే కారణమా?





పవన్‌కళ్యాణ్‌కి నాగబాబుకి సీట్లు ఇవ్వకపోవడం అభిమానులను చాలా బాధించిందని తెలుస్తోంది. ఇస్తే అందరూ అన్నట్లు కుటుంబ పార్టీ అయిపోతుందేమోనని చిరంజీవి ఒకింత సంసయించారేమోనన్న మాటలు పీఆర్పీ కేడర్‌లో విన్పడుతున్నాయి. ఎవరేమనుకుంటారోనని ఆలోచించక పార్టీని బలోపేతం చేసేందుకైనా వారికి టికెట్లు ఇస్తే వారికున్న ఇమేజ్ బట్టి గెలిచేందుకు అవకాశాలే ఎక్కువన్న అభిప్రాయం విన్పడుతుంది. పరిపాలనలో ఒక్కోసారి ఒక్కసీటే ఎన్నో అద్భుతాలకు ఆలవాలమవుతుంది. అటువంటిది చిరంజీవి తమ్ముళ్లని వారికి సీట్లివ్వక పోవడం వల్ల రెండు ప్రాంతాల్లో గెలుపుని చేజేతులాజారవిడుచుకున్నారని కొందరు విశ్లేషకులు అభిప్రాయం పడుతున్నారు.

## పీఆర్పీని వీడిన సెక్స్ స్పెషలిస్ట్ డా॥ సమరం మరయు పరకాల ప్రభాకర్ పార్టీలో తిరిగి చేరిన నారగోని

*లోకోక్తి :* సత్యాన్ని కనుగొనడం కంటే పొరపాటును గుర్తించుటయే తేలిక. పొరపాటును తేలిగ్గా దిద్దుకోవచ్చు కానీ లోలోతుల్లో ఉన్న సత్యాన్ని కనుగొనడమే మహాకష్టం -డా. అబ్దుల్‌కలాం

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

**SAHITHI CERAMICS**

**ALL WALL & FLOOR TILES**

SANITARY WARE



#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

**Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15**

**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**ప్రకటనదారులకు మరియు చందాదారులకు**

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

**ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116**

మీ మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్థసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. కాని ఒక్కోసారి వీలుపడట్లేదు. కాబట్టి మీ ప్రకటనల వివరాలు మాకు ఈమెయిల్ లో పంపితే ప్రచురించగలం.ప్రకటించబడిన రేటు క్రింది ఇవ్వబడిన బ్యాంక్ అకౌంట్లో జమచేసి ఫోన్ చేయగలరు. చందాదారులు చందాలను అలాగే జమచేయవచ్చు. లేదా మీ సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపి సహకరించాలని మనవి. ICICI BANK, CURRENT ACCOUNT NO.: 631605 008664. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్థారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

**మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో ఉచితంగా ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.**

సంవత్సర చందా : రూ. 200/-* అర్థసంవత్సర చందా : రూ. 100/-*

*Address : Editor, **CHRISTAVANAADU,** 3-178, 5th Lane, Adarshnagar, Visakhapatnam-530 040.*
*Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513*

*ఉచితంగా శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

**క్రైస్తవనాడు ఏజెంట్‌నని ఎవరైనా వస్తే పైన ఇవ్వబడిన నెంబర్లకు సంప్రదించాలని మనవి.**

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు
★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి

లోకోక్తి: రాజ్యరక్షణకు, శాంతి భద్రతలను కాపాడుటకు 'రాజు' పాటించే మార్గాలు ఎటువంటివైనా సమర్థనీయాలే - మాకియావెల్లి

# ఆశీర్వాద పండుగలు

**2009 మే 28- 31 వరకు**

**సా॥ 6 గం॥లకు**

**అందరూ ఆహ్వానితులే**

**స్థలం : లంకావారి గ్రౌండ్స్, గాజువాక**

రెవ.సుదర్శన్ జె. కొమనాపల్లి

★ అపహాసకుడు తన్ను గద్దించువారిని ప్రేమించడు వాడు జ్ఞానుల యొద్దకు వెళ్లడు



క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 3 సంచిక : 16 1-15 ఏప్రిల్, 2009

# క్రమశిక్షణ

**★ బుద్ధి వచ్చునని నీ కుమారుని శిక్షించుము అయితే వాడు చావవలెనని కోరవద్దు**

మనకుటుంబంలోనైనా, సంఘాల్లోనైనా, లేక సమాజంలోనైనా క్రమశిక్షణ ఉండాలనే కోరుతాం. దాన్ని ఎంతవరకు మనం అలవర్చుకొని పాటిస్తున్నామన్నదే మిలిన్ డాలర్ ప్రశ్న. క్రమశిక్షణగా ఉండాలనే వారే ఎక్కువ. అలవర్చుకొని ఆచరించువారే బహుస్వల్పం. ఆమాత్రం వారైనా ఉండబట్టే లోకం ఈ మాత్రమైనా శాంతితో విలసిల్లుతోంది. ఒక వేళ ఆమాత్రం వారూ కరువైతే ఇక మిగిలిన వాళ్ళ సంగతి చెప్పనవసరం లేదు. క్రమశిక్షణ చిన్ననాటి నుండి అనగా బాల్యంనుండే అలవర్చాలన్నది అందరికి తెలిసిందే. అయినా అనేకుల్లో క్రమశిక్షణతో కూడిన బ్రతుకులు కనిపించవెందుకు? ఆలోచించాలి. క్రమశిక్షణన్నది ఎవరికైనా భయంతోనో లేక మరేవిధంగానైనా బలవంతపు ప్రక్రియలవల్ల అలవర్చకూడదన్నది గ్రహించాలి. క్రమశిక్షణను ఇష్టపూర్వకంగా మానవులు ఆచరించాలి. అందుకు ప్రేమ అతి ముఖ్యం. ప్రేమతో ఎదుటి వారు ఇష్టపడేట్లు క్రమశిక్షణను నేర్పుతుంటే అవి వారి హృదయాంతరంగాల్లో బలంగా ముద్రించబడతాయనుటలో అతిశయోక్తిలేదు. అట్టి ప్రేమపూర్వక శిక్షణా విధానమే నేటి మనబాలల్ని రేపటి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతుంది. బడైనా, గుడైనా, ఇండ్లైనా ఎక్కడైనా నేర్పబడే క్రమశిక్షణ భయంతోను, నిర్భంధంతోను కూడినదైతే అప్పటికి వారు అలవర్చుకొన్నట్లే కనిపిస్తారు గాని వారి హృదయంలో అయిష్టంతో కూడిన వ్యతిరేకత దినదినం ప్రవర్ధమానమై చివరకు లోకాన్నే ద్వేషించేంత మట్టుకు ఎదగవచ్చు, జాగ్రత్త సుమా! కాబట్టి మనం నేర్పే శిక్షణను ఎదుటి వారెలా తీసుకొంటున్నారో గ్రహించుట మరి ముఖ్యం. అదే అందరికీ శ్రేయస్కరం. మనం నేర్పేక్రమశిక్షణ ఎదుటివారి మనోభావాల్ని.. ముఖ్యంగా మానసికమైన స్వేచ్ఛని హరించకుడేట్లు జాగ్రత్త పడాలి.

**★ తండ్రులారా మీ పిల్లలకు కోపం రేపక ప్రభువు శిక్షణలోను, బోధలోను వారిని పెంచుడి.**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

ఎడిటర్‌కు వ్రాయాలంటే :
Y.KANAKA RAJU
POST BOX - 1635,
AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

కార్యాలయానికి వ్రాయాలంటే:
CHRISTAVANAADU
POST BOX - 405,
WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

## లోకోక్తులు

ప్రేమించడం అంటే హృదయంతో ప్రశంసించడం.
ప్రశంసించడం అంటే మనస్సుతో ప్రేమించటం.

సద్వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామనేదే ముఖ్యం -స్వామీ వివేకానంద

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## గ్రహాల గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట..

బైబిల్ × సైన్స్ 47

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

**★ ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచి యున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు.**


"సూర్యుడి నుంచి ఏడో స్థానంలో ఉన్నప్పటికీ మూడో అతిపెద్ద గ్రహం యురేనస్. ఒక ద్రవ్యరాశి పరంగా చూస్తే నాలుగో పెద్ద గ్రహం. కానీ, చిత్రమేంటంటే...... 1781 దాకా ఈ గ్రహాన్ని ఎవరూ చూడలేదు! సూక్ష్మదర్శిని (టెలీస్కోపు) సాయంతో మనం కనిపెట్టిన మొట్టమొదటి గ్రహం యురేనస్. ఇంతకీ.... ఆ కనుక్కున్నది ఎవరో తెలుసా? విలియం హెర్షెల్.

### తోకచుక్క కాదు!

మొదటిసారి చూసినపుడు హెర్షెల్ ఈ గ్రహాన్ని తోకచుక్క అనుకున్నాడట. కొన్నాళ్ళపాటు పరిశీలించి గానీ చివరికి గ్రహంగా తేల్చుకోలేకపోయాడు. కనిపెట్టిన ప్రతి గ్రహానికి పేరుపెట్టినట్టుగానే దీనికి కూడా జార్జీ అనే పేరు పెడదామని అనుకున్నాడు. మిగతావారికి నచ్చకపోవడంతో చాలా కాలం పాటు 'హెర్షెల్' అనే పేరే ఉండిపోయింది. మరి మిగతా గ్రహాలకు పౌరాణిక పేర్లు ఉండగా, ఈ గ్రహానికి వేరే పేరు ఉంటే బాగుంటుందా? అందుకని 'యురేనస్' అన్న పేరు పెట్టేశారు. అది గ్రీకు పురాణాల్లోని భూదేవి భర్త పేరు.

### ఎంత చల్లనో!

ఈ గ్రహంలో ఉండేదంతా వాయువులే. హైడ్రోజన్ 82 వంతులు ఉంటే, హీలియం 15 వంతులు ఉంటుంది. మిగతాది మీథేన్ వాయువు. అందుకని మానవులు ఈ గ్రహం మీద నిలబడడం సాధ్యం కాదు. ఒకవేళ దీని దగ్గరికి వెళ్లినా అసలు ఉండలేరు, ఎందుకంటారా? ఈ గ్రహం చాలా చల్లగా ఉంటుంది. దీని ఉపరితలం ఉష్ణోగ్రత -197



డిగ్రీల సెంటీగ్రేడ్. అంత చల్లదనం ఎందుకంటే... సూర్యుడికి యురేనస్‌కి మధ్య దూరం 287,10,00,000 కిలోమీటర్లు! సూర్యుడికి శనికి మధ్య ఎంత దూరమో, యురేనస్‌కు శనికి మధ్య అంత దూరం ఉంటుందంటే ఎంత దూరమో మీరే ఊహించుకోవచ్చు.

### నీలం రంగు!

భూమి నుంచి చూస్తే యురేనస్ నీలం , ఆకుపచ్చ రంగుల కలబోతగా కనిపిస్తుంది. అలా ఎందుకో తెలుసా? దీని ఉపరితలం మీద మీథేన్ వాయువు ఎక్కువ కాబట్టే! ఇక యురేనస్ లోపలికి వెళ్తున్న కొద్దీ మీథేన్ వాయువుతో పాటు నీరు, మంచు అమోనియా కలసిన ఆవరణ ఉంటుంది. అంతర్భాగం మాత్రం సిలికాన్ రాయితో కూడి గట్టిగా ఉంటుంది. ఇక ఈ గ్రహం వెలువరించే అయస్కాంత క్షేత్రం భూమి అయస్కాంత క్షేత్రం కన్నా 50 రెట్లు ఎక్కువ.

### 42 ఏళ్ల పాటు చీకటే!

మిగతా గ్రహాల భ్రమణానికీ దీనికి చాలా తేడా ఉంది. ఈ గ్రహం 98 డిగ్రీల పక్కకు ఒరిగి తిరుగుతుంది. అంటే మీరు పక్క మీద పడుకొని మీ చుట్టూ మీరు తిరిగితే ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకుంటే తెలుస్తుంది. ఈ గ్రహం తిరిగే పద్ధతి కూడా అలాగే ఉంటుంది. సెకనుకి 6.82 కిలోమీటర్ల వేగంతో ఒకసారి సూర్యుడ్ని చుట్టి రావడానికి ఏకంగా 82 ఏళ్ళు పడుతుంది. దాంతో ఒకపక్క 42 ఏళ్ళు వెలుతురు...... మరో పక్కన 42 ఏళ్ళ పాటు చీకటే. ఇంతకీ ఈ గ్రహం పక్కకి ఒరిగిపోవుటకు కారణం... ఈ గ్రహం పుట్టిన సమయంలోనే ఏదో పెద్ద గ్రహం లాంటిది ఢీకొట్టడమేనని శాస్త్రజ్ఞుల భావన. ఇక ఈగ్రహం తన చుట్టు తాను తిరగడానికి పట్టే కాలం 17.24 గంటలు! అంటే భూమి కన్నా 7 గంటలు చిన్నది.

సేకరణ, వివరణ: వై.ఎల్.రవిరాజు

క్రైస్తవనాడు మీకు క్రమంగా రావట్లేదా?! అయితే మీ చందాలను / ప్రకటన రుసుములను వెంటనే కార్యాలయానికి పంపి రెగ్యులరైజ్ చేయించుకోవాలని తెలియజేస్తున్నాం.
క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదని గమనించండి

గమనిక : మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాను కట్టి సహకరించండి

క్రైస్తవనాడులో ప్రచురించబడే రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు.

అందరూ ఆహ్వానితులే

# పర్ణశాలల పండుగ

2009 మే 7 నుండి 10 మధ్యాహ్నం వరకు
ఆనందపురం జంక్షన్, వైజాగ్
వాక్యోపదేశకులు : సాధు యోహాను గారు (రేపల్లె)
పాస్టర్ శేఖర్ డానియేలు గారు (ఏలూరు)
పాస్టర్ ఫిలిఫ్ కుమార్ గారు (కోల్‌కత్త)
అపోస్తలుడు **యనమల ఐజక్** గారు, విశాఖపట్నం.

అందరూ ఆహ్వానితులే

★ తండ్రి శిక్షించిన కుమారుడు జ్ఞానముగలవాడగును అపహాసకుడు గద్దింపుకు లోబడడు

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాస్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి)

ఆయన మాట మీద నేను ఆశపెట్టుకొని యున్నాను. కావలివారు ఉదయము కొరకు కనిపెట్టుటకంటే ఎక్కువగా నా ప్రాణము ప్రభువు కొరకు కనిపెట్టుచున్నది.'' - (కీర్తన 130:5,6). ఆ దినమున జనులీలాగు నందురు. - "ఇదిగో మనలను రక్షించునని మనము కనిపెట్టుకొనియున్న మన దేవుడు మనము కనిపెట్టుకొనిన యెహోవా ఈయనే ఆయన రక్షణను బట్టి ఉత్సహించి సంతోషింతము.'' - (యోషయా 25:9).


కనిపెట్టే హృదయానికి తనను గురించిన ప్రత్యక్షత దేవుడు దయచేస్తాడు. ఆయన కొరకు కనిపెట్టే వాడెన్నడును సిగ్గుపడడు. వారు పొరపాటు చేయరు. ఆయన వారి దగ్గరకు వస్తాడు. ఆయన వారికి నమ్మకమైన సహాయకుడు.

***ప్రార్థించవలసిన పద్ధతిని తెలిసికొనడంకోసం వేచియుండుట***

దేవుని చిత్తం మనకు తెలియజేయబడిన తరువాత కూడ, ఆ చిత్తం నెరవేరడానికై ఎలాగు ప్రార్థన చెయ్యాలో దానికోసం కనిపెట్టాలి. ఉదా... మీదేశంలోని ఒక భాగం సువార్త ద్వారా తాకాలని దేవుని ఉద్దేశం అనుకోండి! అది మంచిదే! ప్రశ్న ఏమిటంటే దాని నెరవేర్పు కొరకు ప్రార్థించడమెలా? ఆ ప్రాంత ప్రజల మారుమనుస్సు కొరకు ప్రార్థించాలా? నేను కాదనుకొంటున్నాను మొదటగా దేవుని చిత్తం నెరవేర్పులో పరిశుద్ధాత్మ పాత్ర ఏమిటో తెలిసికోవాలి. సువార్తీకరణకు ఆయనే అధ్యక్షుడు. లోతైన ప్రార్థనకు కూడ ఆయనే అధ్యక్షుడు. కనుక మన ప్రార్థన ఎలా ప్రారంభించాలో అని తెలిసికోవటం కోసం కనిపెట్టాలి. మొదటగా పరిశుద్ధాత్మ దేవుడు ఆ ప్రాంత ప్రజల భారాన్ని కొంతమంది గుండెల్లో పెట్టవచ్చు. అప్పుడు వారు ఆ అంశమును గూర్చి రాత్రింబగళ్ళు ప్రార్థిస్తారు. లేకపోతే ఆత్మతో నింపబడిన యవ్వనస్థులు సువార్తకు ఆ పని నిమత్తం అక్కడికి వెళ్ళడానికి ప్రార్థించమని చెప్పవచ్చు. వేరే ఏదైనా చెప్పవచ్చు. ఒకటి మాత్రము తథ్యము. దేవుడు కనిపెట్టే వారిని నడిపిస్తాడు. వారితో కలసి ప్రార్థిస్తాడు. ప్రార్థించే ప్రజలను సిద్ధపరుస్తాడు. ఎంత దీవెన.

**ప్రార్థనలో ద్విగుణీకృతమైన ఉత్సాహం కొరకు వేచియుండుట**

మనము ఆదరణకర్త యొక్క ప్రత్యేక నడిపింపులో ప్రార్థిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు అలసిపోతుంటాము. లేక మనలను కృంగదీసేంత వత్తిడికి గురి అవుతాము. అట్టి సమయాలలో ద్విగుణీకృతమైన (పునరుజ్జీవించబడిన) బలము కొరకు ప్రార్థనలో కనిపెట్టాలి. మనము కనిపెట్టి ప్రార్థించాలని ప్రభువుచే ఆజ్ఞాపించబడ్డాము. - ''యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము. ధైర్యము తెచ్చుకొని నీ హృదయమును నిబ్బరముగా నుంచుకొనుము. యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము.'' - (కీర్తన 27:14). పై ఆజ్ఞ ప్రభువుది. దానిని గైకొనువారు అందులో ఉన్న ఆశీర్వాదాన్ని కనుగొంటారు. బైబిల్ ఇంకా ఈ విధంగా చెప్తుంది. -''సొమ్మసిల్లిన వారికి బలమిచ్చువాడు ఆయనే శక్తి హీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయనే. బాలురు సొమ్మసిల్లుదురు అలయుదురు. యౌవ్వనస్థులు తప్పక తొట్రిల్లుదురు. యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు. వారు పక్షిరాజు వలె



పాస్టర్ జెకర్యాస్ టానీ ఫోమమ్
14-03-2009న ప్రభువునందు నిద్రించిరి

రెక్కలుచాపి పైకెగురుదురు. అలయక పరిగెత్తుదురు సొమ్మసిల్లక నడిచి పోవుదురు.'' - (యెషయా 40:29-31) దీనిని బట్టి కొంతమంది అలయకుండా గంటల తరబడి గొప్ప ఆత్మీయ పోరాటము కొనసాగించగలరు. మరి కొందరు కొన్ని నిమిషాలు ప్రార్థించగానే అలసిపోతారు.

(ఇంకావుంది)

# విశాఖ ఐ.పి.సి. చర్చిలో ఘనంగా జరిగిన జకర్యాస్ టానీఫోమమ్ జ్ఞాపకార్థ కూడిక



టానీఫోమమ్ లాంటి ప్రార్థనా పరుని జ్ఞాపకార్థ కూడికను జరిపి విశాఖ సహోదరులు ఎందరికో మార్గదర్శులైయ్యారన్న అభిప్రాయాలే ఎక్కువగా విన్పించాయి. విశాఖ క్రైస్తవులంతా రాబోవు రోజుల్లోనైనా ఇలా ఒకే త్రాటిపై ఉండాలనే ఎక్కువ మంది కోరుతున్నారు. చూడాలి మరి! రాబోవు రోజుల్లో ప్రభువు పరిచర్య ఎలా ఉంటుందో? పరిచర్యను ప్రోత్సహిస్తూ సహకరించువారెందరు లేస్తారో? అనేకులు లేవాలనే అందరి ప్రార్థన.



*విశాఖపట్నం :* విశాఖపట్నం సెంట్రల్ కమిటీ పాస్టర్స్ ఆధ్వర్యంలో ప్రార్థనా పరులైన జకర్యాస్ టానీఫోమమ్ జ్ఞాపకార్థ కూడిక ఘనంగా జరిగింది. సెంట్రల్ కమిటీ వారిటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అనేకుల అభినందనలను అందుకున్నారు. జకర్యాస్ టానీఫోమమ్ ఓ గొప్ప ప్రార్థనాపరులని నాడు వక్తలు ప్రశంసించారు. ఆయన కేవలం ప్రార్థనపైనే 100కుపైగా పుస్తకాలను రచించారట! ఇది చాలా ఆశ్చర్యమైన సంగతని వక్తలందరూ ఉద్ఘాటించారు. పాస్టర్ ఎం. మోహనరావు జకర్యాస్ టానీ ఫోమమ్ సాధారణ జీవితం గడిపారన్నారు. ప్రభువునందు నిరాడంబర జీవితం గడిపిన టానీ ఫోమమ్ జీవనయానం అందరికీ ఆచరణీయమని ఎం. మోహనరావు చెప్పారు. నేడు అనేకులు ఈ విషయాన్ని గ్రహించి వారి జీవితాలను సరిచేసుకోవాలని పాస్టర్ ఎం. మోహనరావు హితవు పలికారు. సభావేదికపై పాస్టర్ ఎం. ఎ.పాల్, పాస్టర్ విన్సెంట్ జకర్యా తదితరులు ఆసీనులయ్యారు. టానీఫోమమ్ జీవిత విషేషాలలో కొన్ని ఘట్టాలను సభికులకు తెరపై చూపారు. చూపుటే గాక వాటిని విశ్లేషించుట అందరినీ ఆకట్టుకొంది. జకర్యాస్ టానీఫోమమ్ మన దేశస్థులు కానప్పటికి ఆయన సేవలకు, ఆయనకు విశాఖ సహోదరులతో ఉన్న అనుబంధానికి గుర్తుగా నాటి కార్యక్రమం ఏర్పాటు చేసిన పాస్టర్ ఎం.ఎ.పాల్ తదితరులు ఎంతైనా అభినందనీయులు. ఇటువంటి కార్యక్రమాలే సహోదరుల మధ్య ఐక్యతను పెంపొందింపజేస్తాయని కూడిన వారెందరో తమ అభిప్రాయం వెలిబుచ్చారు. జకర్యాస్



# నదులపొడవు తెల్సుకుందాం!

ప్రపంచంలో గల నదుల్లో కొన్నిటిని గూర్చి తెల్సుకుందాం. వాటి పొడవును గూర్చి ఆలోచిస్తే అబ్బో అన్పించక మానదు. నదులన్నిటి కంటే పొడవైననది నైలునది. ఆఫ్రికా ఖండంలోనున్న ఈ నది పొడవు 6693 కిలోమీటర్లు. ద్వితీయ స్థానం అమెజాన్ నదిదే. అమెజాన్ నది పొడవు 6463 కిలోమీటర్లు. తర్వాత వరుసలో యాంగ్జీనది 6378 కి.మీ. హువాంగ్ హీ 5463 కి.మీ. ఓబ్ ఇర్టిష్ 5410 కి.మీ. అముర్‌నది 4415 కి.మీ. లినా నది 4399 కి.మీ. కాంగోనది 4373 కి.మీ. మెకంజీనది 4241 కి.మీ. మెకాంగ్‌నది 4183 కి.మీ. పొడవుఉన్నాయి.

# జెరూసలెం



క్రైస్తవుల్లో అనేకులకు జెరూసలెం పవిత్రనగరం. మొత్తం జనాభా సుమారు లక్షన్నర. అందులో పదోశాతమే అనగా 15 వేలమందే క్రైస్తవులట. ఆశ్చర్యంగా లేదూ?

బహిరంగ సభల్లోను, ఫెలోషిప్‌ల్లోను, కూటముల్లోను, టీ.వి.ల్లోను.....

# దుర్భోధలు బోధిస్తున్న ప్రసంగీకులకు చెక్ పెట్టనున్న — క్రైస్తవనాడు

**లేఖనాల్లోనున్న దైవోద్దేశాలు** క్రైస్తవనాడు పాఠకుల కోసం ప్రత్యేకం! త్వరలో...

అపూర్వం ! అద్భుతం!! అనబడే విధంగా సంభ్రమాశ్చార్యాల్లో మిమ్మల్ని ముంచెత్తుతూ దేవునిలో బలంగా ఎదిగేందుకు 'క్రైస్తవనాడు' ఎడిటర్ వై. కనకరాజు కలం నుండి జాలువారే ధారావాహిక శీర్షికే

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా''

❑ మీలో అనేకులు ఇంతకు ముందు ఎరుగని లేఖన నిగూఢ మర్మాలు ❑ ఔనా! అని ఆశ్చర్యపరిచే అంశాలు
❑ లేఖనం ఇంతస్పష్టంగా వివరిస్తుంటే ఇన్నాళ్లూ ఎందుకు గ్రహించలేక పోయామని మీ కన్పించక మానదు.
❑ మూస బోధల్లో మిమ్మల్ని మభ్యపెట్టి తమ పబ్బం గడుపుకొంటున్న వారి ఆటలు ఇక సాగవని మీరే చెబుతారు.
❑ దుర్భోధకులను అడ్డగించి సరియైన మార్గాన నడిపించే మార్గదర్శకులుగా మీరే అవుతారు. ❑ పనిలో పనిగా అనేక దుర్భోధకులు వారు వ్రాసిన పుస్తకాలలోను వారు చేస్తున్న ప్రసంగాలు (సభల్లోనైనా లేక టీ.వి.ల్లోనైనా) లేఖన వెలుగులో అవి ఎంతవరకు నిజమోనన్న వివరణలూ వస్తాయి. వారి వారి పేర్లతో సహా సంపూర్ణ వివరాలిస్తూ ఆయా రచనలు సాగుతాయి. బట్టబయలు కాబోతున్న దుర్భోధకుల ఆట కట్టించండి. తద్వారా దేవునిలో మీరు ఎంత ఎదిగారో లోకానికి కన్పరచుకోండి! దేవునిలో అత్యధిక మహిమను పొందండి!! అనేకుల ఆ మహిమను పొందేవారిగా చేయండి!!!

మీ సందేహాలు మాకు ఉత్తరాల ద్వారా పంచుకోండి. జవాబులు క్రైస్తవనాడు ద్వారా పొందండి. మీ ఫోటో, అడ్రసు, ఫోన్ నెంబరు తప్పక పంపండి. ఈ ఆర్టికల్ ప్రారంభించమని ఎప్పటినుండో అనేక మంది సహోదరులు నన్ను కోరుతున్నారు. తగిన సమయంలో దేవుడే మొదలు పెట్టిస్తాడు బ్రదర్ అంటూ వారికి చెప్పేవాడిని. ఇప్పుడు మొదలు పెట్టిస్తున్నందుకు దేవునికి స్తోత్రం.

**"గ్రహాంతర వాసులున్నారా?" లేఖనాల వెలుగులో.... 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా!?!'**

శీర్షిక చదివి లేఖనాలకు లోబడి బలపడండి. సత్యం ఎరగండి! దుర్భోధకులను ఖండించండి!!

**ఎన్నికల సిత్రాలు** క్రైస్తవనాయకులు - రాజకీయాలు


ప్రతీనెల విశాఖలో...


రెవ. డా. **పి.జె. స్టీఫెన్‌పాల్** గారి

ప్రసంగాలు !

ఆఖరి శనివారం

కళాభారతి ఆడిటోరియం, మద్దిలపాలెం


సా॥ 6 గం॥ల నుండి




*లోకోక్తి :* ప్రేమ మీద మనకెటువంటి అధికారము లేదు. అదొక అగ్ని. అంటించాలనుకుంటే అంటుకోదు. ఆర్పేయాలనుకుంటే ఆరదు. -గాలిబ్


శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి !!

మరనాత వేద పాఠశాల - విశాఖ



మరనాత విశ్వాస సమాజపు పరిచర్య

తెలుగు వారికి సువార్తను అందించే మహోద్యమంలో సుశిక్షితులైన సువార్తికులు, కాపరుల కొరత తీవ్రంగా ఉంది. పనివారు ఎంత మంది ఉన్నా చేయవలసిన పని ఎంతో మిగిలి ఉంది.

సత్య సువార్త మార్పులేనిది కాని మారుతున్న కాలానుగుణంగా సువార్త పరిచర్య పద్ధతులలో మార్పు రావాలి. రెండు దశాబ్దాలకు పైగా **మరనాత వేదపాఠశాల** యువతను సేవ, వాక్య తర్ఫీదులో దైవ సేవకు, దేశసేవకు అక్కరకు వచ్చే యోధులుగా తీర్చిదిద్దుటలో ఉన్నతస్థాయికి చేరుకున్నది. దైవజనులు **శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి ఆధ్వర్యంలో** ప్రకృతి అందాలొలికే విశాఖ నగరంలో శిక్షణ అందివ్వబడుచున్నది.

**నిర్వహించు కోర్సు :** 1 ) **Diploma in Biblical Studies (D.B.S)**
రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) **Bachelor of Theology (B.Th)**
మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**ఈ కోర్సుకు అర్హతలు :** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18 సం॥ల పైన వయస్సు గలవారు .

**భోజనము, వసతి :** ఉచితం. స్త్రీలకు ప్రత్యేక వసతి.

**బోధనా భాష :** తెలుగు

వేద విద్యలో భాగంగా ఆసక్తి పరులకు సంగీతం, కంప్యూటర్, ఆంగ్ల భాషలలో ప్రత్యేక శిక్షణ.
వేద విద్య పూర్తిచేసినవారికి సంఘ స్థాపన, సేవార్థమైన ప్రోత్సాహ మియ్యబడును.

ఏప్రియల్ 20 నుండి మే30 వరకు 6 వారముల పాటు వేసవి తరగతులు కూడా నిర్వహించబడును.

**ప్రత్యేకతలు**
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం. వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము .

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 30/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.



**ప్రారంభ తేది : జూన్ చివరి వారంలో, 2009**

వివరములకు సంప్రదించవలసిన చిరునామా :
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
డోర్.నెం. 50-1-61/3 అల్లూరి సీతారామరాజు నగర్, సీతమ్మధార,
విశాఖపట్నం - 530 013. 9949590555,(0891) 2793296



**FREE BIBLE BOOKS**

**WRITE / SMS TODAY**

*S.VIJAYA PRAKASH*
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.
Phone: 0883-2463541
Cell : 9346952065


## తెలుసుకుందాం! ★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

- ❖ భూకేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది టాలమి.
- ❖ నెబ్యూలార్ పరికల్పనను ప్రతిపాదించినది లాప్లెస్.
- ❖ భూమికి దగ్గరగా ఉన్న నక్షత్రం సూర్యుడు.
- ❖ హేలీ తోకచుక్క 2062 సంవత్సరంలో తిరిగి భూ సమీపానికి వస్తుంది.
- ❖ ఇటీవల ఉల్కాపాతం (2004) స్విఫ్ట్‌టటిల్ అనే తోకచుక్కవల్ల జరిగింది.
- ❖ మొదటి అంతరిక్ష యాత్రికుడు డెనిస్‌టిటో.
- ❖ అత్యధిక పరిభ్రమణ కాలం కలిగిన గ్రహం ప్లూటో.
- ❖ నెప్ట్యూన్ అనేగ్రహం తన కక్ష్యను అతిక్రమించడం జరిగింది.
- ❖ భ్రమణ, పరిభ్రమణ కాలాలలో ఒకటిగా ఉన్నది చంద్రుడు.
- ❖ భూమి యొక్క ఆకారం ఆరంజ్ పండులాగ కన్పిస్తుంది.
- ❖ కేసిని ఉపగ్రహ వాహక నౌక శని గ్రహ పరిశోధనకు ఉద్దేశించినది.
- ❖ అతి తక్కువ ఉష్ణోగ్రత కలిగిన గ్రహం నెప్ట్యూన్.
- ❖ ఖగోళాలలో దూరాలను కొలవడానికి ఉపయోగించిన ప్రమాణం ఆంగ్‌స్ట్రామ్ యూనిట్.
- ❖ భూమధ్యరేఖ చుట్టుకొలత 24,814 మైళ్ళు.
- ❖ భూమి యొక్క వయస్సు 4.6 బిలియన్ సంవత్సరాలు.
- ❖ అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన గ్రహం శుక్రుడు.
- ❖ సూర్యునికి అతి దగ్గరగా ఉన్న గ్రహం బుధుడు.


### భారతీయం

- ❖ డాల్ సరస్సు జమ్ము కాశ్మీరులో ఉంది.
- ❖ భారతదేశంలో నీటిపారుదల సౌకర్యాలు అత్యధికంగా బావులు భూగర్భజలాలు ద్వారా లభిస్తాయి.
- ❖ సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ నర్మదా నదిపై నిర్మించారు.
- ❖ కలకత్తా రేవు పరిరక్షణకు సంబంధించిన బ్యారేజి ఫరక్కా బ్యారేజి.
- ❖ కేంద్ర జలసంఘాన్ని 1945లో స్థాపించారు.
- ❖ సంకోశ్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ భూటన్ దేశంలో ఉంది.
- ❖ ప్రపంచంలో అతి పొడవైన బహుళార్థ సాధక ప్రాజెక్ట్ హీరాకుడ్ ప్రాజెక్ట్.
- ❖ దేశంలో కాలువల ద్వారా ఎక్కువగా వ్యవసాయ భూములకు నీటి వసతులున్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్.
- ❖ దేశంలో నీటివనరుల సాంద్రత అధికంగా ఉన్న రాష్ట్రం పంజాబ్.
- ❖ భారతదేశంలో వరిని అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం పశ్చిమబెంగాల్.
- ❖ భారతదేశంలో కేంద్ర వరి పరిశోధనా సంస్థ ప్రధాన కేంద్రం కటక్ లో ఉంది.
- ❖ భారతదేశంలో గోధుమను ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువగా ఉత్పత్తి చేస్తారు.
- ❖ సుగంధ ద్రవ్యాల ఉద్యానవనం అని కేరళ రాష్ట్రాన్ని పిలుస్తారు.

### జి.కె.

- ❖ ప్రపంచంలో ఎత్తయిన కోటోపాక్సి అగ్నిపర్వతం ఈక్వెడార్ (ఆండిస్) దేశంలో ఉంది.
- ❖ భూమిపై నివసించే జంతువులలోకెల్లా అతి పెద్ద జంతువు ఆఫ్రికన్ ఏనుగు.
- ❖ భూమిపై నివసించే జంతువులలోకెల్లా అతి వేగరంగా పరిగెత్తే జంతువు చిరుతపులి.
- ❖ వైశాల్యపరంగా ప్రపంచంలోకెల్లా అతి పెద్ద నగరం లండన్.
- ❖ ప్రపంచంలో జనాభాపరంగా అతి పెద్దదేశం చైనా.
- ❖ వైశాల్యపరంగా మనదేశంలోకెల్లా పెద్ద జిల్లా లఢక్.
- ❖ మనదేశంలో పెద్ద గుమ్మటస్థూపమైన గోల్‌గుంబజ్ బీజాపూర్ (కర్ణాటక) లో కలదు.
- ❖ మనదేశంలో వేగంగా నడిచే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీ భోపాల్ నగరాల మధ్య నడుస్తుంది.
- ❖ మనదేశంలో ఎత్తైన బాక్రానంగల్ ఆనకట్ట సట్లెజ్ నదిపై నిర్మితమైంది.
- ❖ ప్రపంచంలో పెద్ద ద్వీపకల్పం అరేబియా ద్వీపకల్పం.
- ❖ ప్రపంచంలో పెద్దదైన బ్రిటిష్ మ్యూజియమ్ లండన్‌లో ఉంది.
- ❖ మనదేశంలో పెద్దదైన ఉలార్ సరస్సు కాశ్మీర్ రాష్ట్రంలో ఉంది.
- ❖ ప్రపంచంలో ఎత్తయిన టిటికా సరస్సు బొలీవియా దేశంలో ఉంది.

బైబిల్ ప్రామాణికంగా ఎడిటర్ కలం నుండి అనేక లేఖన మర్మాలను లోకంలో జరుగుతున్న వాటితో సరిపోలుస్తూ వివరించబడుతున్న సంచలనాత్మక వివరణలు...



## తండ్రియైన దేవుని ప్రేమ మన ప్రభువైన యేసుక్రీస్తుకృప పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసం మాకు తోడుండగా... "క్రైస్తవనాడు విజయాలకేం కొదువ"

దేవునిలో నా జతపనివారలు, క్రీస్తునందు సహోదరులు, క్రైస్తవనాడు పాఠకులందరిదీ విజయం

★ దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానమును యేసుక్రీస్తునందు వెల్లడి పరుచుటకు మా హృదయములలో ప్రకాశించెను. మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుటలేదు గాని క్రీస్తుయేసును గూర్చి-ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి- యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము.

**దేవునికే మహిమ**

పై వాక్యం మా యెడల ముమ్మాటికి నిజమని నిశ్చయంగా చెప్తున్నాం. పరిచారకులంగానే మమ్మల్ని మేం భావిస్తున్నాం. కాబట్టే ఎవరు ఎప్పుడు పిలిచినా పలుకుతున్నాం. అవకాశమున్నా లేకున్నా కలిసేందుకు ప్రయత్నిస్తున్నాం. అనేకుల్ని కలుస్తున్నాం. కుటుంబం యావత్తూ సేవకై ఇష్టపడి కష్టపడుతున్నాం. వచ్చినదేదైనా.... ప్రభువు సేవలోనే సద్వినియోగపరుస్తూ తరిస్తున్నాం. మా వెనుక మాట్లాడుకొనే వారి మాటల్ని మా చేతల్తో అనగా పరిచర్య రూపాన చూపి దేవుని ఆశీర్వాదానికి నోచుకొంటున్నాం.

— అందుకు దేవునికి స్తోత్రం

## ★ క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించు వారందరు హింసపొందుదురు

**రెండవ భాగం**

అవి చదివినంత మాత్రానికే వారలా అంటున్నారంటే బైబిల్లోగల అనేక హెచ్చరికా పూర్వక వాక్యాలను ఇంకెలా జీర్ణించుకోగలరన్నదే నా ప్రశ్న. ప్రియులారా! నేను వ్రాసినదేదైనా అది సువార్తే కావచ్చు, చాకిరేవు కావచ్చు, డియర్ ఎడిటర్ కావచ్చు, మీప్రశ్న-ఎడిటర్ జవాబు కావచ్చు, లోగడ వ్రాసిన శీర్షికలేవైనా కావచ్చు అవి అనేక లేఖనమర్మాల్ని వివరించేవే సుమా! కాబట్టి ప్రతి శీర్షికా చదవండి. లేఖన మర్మాల్ని ఎరగండి! మరింత తెలుసుకొనుటకు, తద్వారా అనేకులకు తెలియపర్చుటకు మాకు వ్రాయండి. శీర్షికల్లో స్థలా భావముండుట వల్ల సంపూర్ణంగా దైవజ్ఞానాన్ని లేఖనాధారంగా వివరించుటలేదు. మీ సందేహం మాకు వ్రాస్తే అందుకు తగిన విధమైన జవాబు లేఖనాలను బట్టే వివరించగలం. లేఖనాలకు భిన్నంగా నా రచనలుండవన్నవి పాఠకులైనా, సహోదరులైనా గమనించాలి. మమ్మల్ని కువిమర్శకులు ఏమనుకుంటున్నా పర్వాలేదు. నేను, నాకుటుంబం, దేవుని జతపనివారలు, ముఖ్యంగా అవి చదువుతున్న మీరందరూ దైవలేఖనాల్లోని నిజాల్ని ఎరుగుతూ బలపడాలన్నదే ముఖ్యం. దేవుని అనగా వాక్యాన్ని ఎరుగుతూ సంపూర్ణంగా బలపడుటకే మన బ్రతుకు నిండాలి. మనమంతా అలా అలా క్రమక్రమంగా దేవుని చిత్తప్రకారము ఎదగాలి. మన ఎదుగుదలే ఎందరికో మాదిరిగా దేవుడే చూపగలరు. అందును బట్టి మనం అను నిత్యం దేవునిలో ఒదిగి ఉండాలి. ప్రతి విషయంలోను తండ్రియైన దేవునికి మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు ద్వారా కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. ఇది లేఖన సాక్ష్యం. మనందరం గ్రహించుట అత్యావసరం. లేఖనాలు గ్రహిస్తూ గురియొద్దకే సాగువారికి దేవుడే సహాయకులు. అట్టివారిని వ్యతిరేకిస్తూ లోకాశలతో జీవితాన్ని గడుపుతూ, తమ భార్యా బిడ్డలకవే నేర్పుతూ లోకంలో దర్పాన్ని వెలగబెడుతున్న వారు అంతకంతకూ దిగజారిపోతారు. సాతాను వారిని వాడుకొంటూ ఒకనాటికి అనగా చివరకెళ్తున్నకొలదీ నాశనం చేస్తుంది. దేవునికి దూరపరుస్తుంది. వారి ధన దర్ప అహంభావాలే వారి నాశనానికి హేతువులౌతాయి. అట్టి స్థితిలో వారికి దైవ సహాయం కించిత్ కూడా లేకపోవుటచే లోకంలోనూ తృణీకరించబడతారు. ఛీకొట్టించుకొంటూ జీవనాన్ని గడపాల్సివస్తుంది. లోకంలో తలెత్తుకొని మేమిలా బ్రతుకుతున్నాం, మా కుటుంబ జీవన విధానమిది అని చెప్పకోలేని దౌర్భాగ్యస్థితిలో ఉంటారు. అయితే లేఖనాలను అనుదినం ఎరుగుతూ తమ బ్రతుకుల్ని ప్రభువులో పండించుకుంటున్న వారు అలా ఉండరు. రోజురోజుకూ తమ బ్రతుకుల్ని క్రీస్తులో పండించుకుంటు అనేకులకు ఆశీర్వాదకరంగా కన్పడతారు. ఇది నిర్వివాదాంశం. దినదినానికి తమ బ్రతుకుల్లో ప్రభువు చేస్తున్న మార్పులను, తద్వారా తాము పొందుతున్న మేలులను లోకానికి ప్రస్ఫుటంగా కనబర్చుకొంటారు. నేనైనా నాతోటి దేవుని జతపనివారైననూ అదే ఆలోచిస్తాం. ప్రతిదినం మనలో మార్పు కొట్టొచ్చినట్టు లోకానికి కన్పడుతుందా లేదాయన్నదే పరీక్షించుకుంటుంటాం. అందును బట్టియే మేము దేవుని స్తుతిస్తుంటాం. పాఠకులకు అట్టి విషయాలనే తెలియజేస్తూ శీర్షికలు వ్రాస్తుంటాం. మనమలా ఉండుటే కదా దేవుడు కోరేది. ఆయన అభిష్టాన్ని నెరవేర్చే బిడ్డలుగానే మనం ఈ లోకంలో ఉన్నంత కాలం జీవించాలి. తద్వారా తండ్రియైన దేవునికి, కుమారులైన యేసుక్రీస్తుకి మహిమ. మనల్ని బట్టి యేసుని దూషింపకుండా జీవించుటే ఎంతో ప్రాముఖ్యమన్న సంగతి ఎరిగి జీవించువారే లోకంలో శ్రేష్టులు. అట్టి శ్రేష్టత దేవుని వాక్యంలో ఎదుగుతుంటే దాన్ని మన జీవితాల్లో అమలుపరుస్తుంటే దానంతటదే వస్తుంది! ఏమంటారు?

**★ అయితే దుర్జనులును వంచకులును ఇతరులను మోసపరచుచు తామును మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు**

❑ బైబిల్లో మొహమ్మద్? ❑ బైబిల్ దేవుని గ్రంథం కాదు! ❑ యేసు క్రీస్తు దేవుని కుమారుడు కాదు!! ఇటువంటి అనేక బోధనలతో....

త్వరలో

## ఇస్లాం పేరిట కొందరు ముస్లింలు క్రైస్తవులను గలిబిలి చేయుచున్నారా?!

ప్రభువునందు ప్రియులకు, కొందరు ముస్లిం నాయకులు ఇస్లాంను గూర్చి ప్రకటిస్తూ క్రైస్తవులను గలిబిలికి లోనుగావిస్తున్నారని అనేక ప్రాంతాల్లో వింటున్నాం. ఇస్లాం పేరిట సభలు ఏర్పాటు చేస్తూ బైబిలును, యేసుక్రీస్తును గూర్చి కొన్ని అసంబంద్ధ విషయాలను బోధిస్తున్నారని మా పరిశీలనలోను తెలిసింది. ఆయా విషయాలకు సంబంధించిన కొన్ని వీడియోలను సేకరించాలని ఆశిస్తూన్నాం. అందు అనేక విషయాలను ముస్లింలు వివరిస్తూ బైబిలును, యేసుక్రీస్తును క్రైస్తవులు ఉన్నతంగా ఊహించుకుంటున్నారని చెబుతున్నారట! క్రైస్తవులు భావిస్తున్నట్లు యేసుక్రీస్తు దేవుని కుమారులు కారని, బైబిలు దైవగ్రంథం కానేకాదని బైబిలును బట్టియే వివరిస్తూన్నారని తెలిసింది. తర్వాత వారి గ్రంథమైన ఖురాన్‌ను బట్టి కూడా బోధిస్తూ యేసుక్రీస్తును, బైబిలును విమర్శిస్తున్నట్లును అనేకమంది క్రైస్తవులు మాకు తెలిపుతున్నారు. క్రైస్తవనాడులో వాటికి సరైన విధంగా జవాబులిస్తూ ప్రతి స్పందిస్తే అవి చదివి మేము కూడా నిజానిజాలు తెల్సుకొనుటకు అవకాశముంటుందన్న అనేక మంది కోరికను తీర్చాలనే మాకుంది. త్వరలో ఆ శీర్షికను ప్రవేశపెడ్తున్నాం. మీ దగ్గరేమైనా అట్టి వాటికి సంబంధించిన డివిడీలు, సిడీలు గాని ఉంటే తక్షణం క్రైస్తవనాడు కార్యాలయానికి పంపి సహకరించగలరు. మీ స్పందనలకొరకు ఎదురుచుస్తూ... మన ప్రభువైన యేసుక్రీస్తు ఔన్నాత్యాన్ని చదివిన అందరికీ అర్థమయ్యే రీతిలో ప్రచురించుటకు ఇష్టపడుతున్నాం.

**పూర్ణమనస్సుతోను, పూర్ణ ఆత్మతోను, పూర్ణ సత్యముతోను తగు విధంగా జవాబిస్తూ వివరించేట్లు మీరంతా మాకొరకు ప్రార్థించుడి.**

మీ అభిమానానికి పాత్రుడు, క్రీస్తునందు మీ సహోదరుడు - **వై.కనకరాజు (ఎడిటర్)**

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

ప్రభువునందు ప్రియులకు ! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!

★ సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దాని వలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట ఎంత మనోహరము.

ప్రశ్న : క్రైస్తవనాడు ద్వారా మీరెన్నో ఆధిక్యతలు పొందారని మా నమ్మకం. ఆశీర్వాదాన్ని కూడా రిలీజ్ చేసారని తెలిసింది. ఆ పత్రిక ఎలా ఉంది?

జవాబు: నిజమే! క్రైస్తవనాడు ద్వారా క్రైస్తవలోకంలో అనేక అధిక్యతలను ప్రభువైన యేసుక్రీస్తు మాకుటుంబానికిచ్చారు. అవేవనగా ముందుగా నాకు తన జ్ఞానాన్ని దినమంతా తెలియజేస్తూ వ్రాయించుకుంటుంటారు. దేవునికే మహిమ. నాభార్య బిడ్డలకు బైబిలే నేర్చుకోమంటూ నాకు తెలిసిందీ నేర్పుతుంటాను. ప్రతిదినం రాత్రివేళ మాకుటుంబములో ప్రార్ధనచేసుకుంటాము. నాలుగేళ్లకే ఎందరికో తెలియని అనేక మర్మగర్భ విషయాలను బైబిల్లోనుండి యేసుక్రీస్తు నాకు తెలియజేస్తూ వ్రాయించారు. అవన్నీ వ్రాయుట నాకెంతో ఇష్టం. క్రీస్తు తన మహిమలో నన్ను తలగానే ఉంచారు. తోకగా ఉంచలేదు. లోకంలోనైతే నేను చిన్నవాడనే సుమా! ఆశీర్వాదం కూడా ప్రభువుకు మహిమను తెచ్చేదిగానే ఎల్లప్పుడు ఉండాలని మా ఆకాంక్ష. అందుకు మా వంతు ప్రయత్నం మేము చేస్తూనే ఉంటాం. మా కొరకు ప్రార్థించండి.

ప్రశ్న: నేటికాపరెల్లెందరో తమ బిడ్డలనుగూర్చి, తమను గూర్చి అనేక ప్రణాళికలు వేస్తుంటారు. దీనిపై మీ అభిప్రాయమేంటి?

జవాబు: నేటివారైనా ఏనాటివారైనా ప్రణాళికలేయుట మనపనికాదు. ఏదైనా దేవునికి విడిచిపెట్టాలి. ఎందుకంటే అది దేవుడే సంకల్పిస్తాడు కాబట్టి. ఆయాపనులేవైనా అవి మనకోసమైనా, మనపిల్లలకోసమైనా సరే. దేవునికి అప్పగిస్తే తగిన రీతిగా ఆయా కాలములలో మనకుటుంబం యావత్తును సక్రమంగా నడుపుతారు. తద్వారా మనం, మనకుటుంబం యావత్తూ లోకానికి ఆశీర్వాద కారణంగా కన్పడుతుందనుట అతిశయోక్తి కాదు. మన కుటుంబస్తులకు, బిడ్డలకు ఎవరికైనా "బైబిలు" అనగా "యేసుక్రీస్తు" ను నేర్పాలనే చెబుతుంటాను. బైబిలును మనం నేర్పామంటే వారికి లోకంలో ఎలాంటి బ్రతుకు ఇస్తే మంచిదో అటువైపు దేవుడే తోడుండి నడుపుతారు. ఇది లేఖనసత్యం. అందరూ ఎరుగుట అవశ్యం. ఇది నిజం!

ప్రశ్న : బోధనలలో మీకు వింతగా కన్పించేవి ఉన్నాయంటారా? ఉంటే అవేంటి?

జవాబు : చాలా ఉన్నాయి. కొందరు అలవాట్లో పొరబాటో లేక వీళ్ళ అధిక తెలివితేటలో, మరి గుడ్డితనమో నాకు తెలియదుకాని ఒక విషయం మీకు చెబుతాను, మీరూ ఆలోచించండి! మొదటి థెస్సలోనీకైయులకు, రెండవ థెస్సలోనీకైయులకు; మొదటి తిమోథీ, రెండవ తిమోథీ; మొదటి పేతురు, రెండవ పేతురు అలా చెప్తుంటారు. ఇది చాలా తప్పు. చరిత్రలో వ్రాయబడిన పరిపాలకుల్లో మొదటి పులకేశి, రెండవ పులకేశి లాంటివెన్నో చదువుతుంటాం. అంటే మొదటి వాడు, రెండవాడు వేర్వేరని అర్థం. ఆ సంగతి మనకు తెలుసు. మరి బైబిల్లో మొదటి పేతురు, రెండవ పేతురు అని ఇద్దరున్నారంటారా? లేరనే లేఖనాలు చెప్తున్నాయి. కాబట్టి మొదటి పేతురు, రెండవ పేతురు అనకుండా పేతురు వ్రాసిన మొదటి పత్రిక, రెండవ పత్రిక అని బైబిల్లో వ్రాయబడింది. ఉన్నదున్నట్లు చదివితే చాలుగా! ఉన్నదున్నట్లు చదవని వారు గ్రుడ్డివారేకదా. వారిని గ్రుడ్డిగా నమ్ముతూ అనుసరించేవారు గుంటలో పడుట ఖాయం. ఆలోచించండి!

ప్రశ్న : ఎవరికైనా వ్యక్తిగతంగానైనా లేక కుటుంబపరంగానైనా ఇబ్బందులొస్తే మినిస్ట్రీల అధిపతులకు చెప్తే ఏదైనా సహాయం లభిస్తుందని భావించుట కద్దు. వారు ఆదరించి బలపరుస్తుంటారని కూడా కొందరి భావన. అనేక సార్లు సహాయమడిగినవారికి వారు ఎట్టి సహాయం చేయక -ప్రార్థన చెయ్యండి! అని చెప్తుంటారట. ఆయా సమయాల్లో సహాయం కోరే వాళ్లకి ఇంకా వేదన పెరుగుతుంది. ఇది వారికి న్యాయమా? బైబిలు ఈ విషయంలో ఏమంటుంది?

జవాబు : ఎటువంటి ఇబ్బందులొచ్చినా ముందుగా దేవుని వేడాలి. దేవునికి మన ఇబ్బందులు తెలుసని గ్రహించుట అవశ్యం. ఆయనే వాటికి అనుమతి ఇచ్చాడని గ్రహించాలి. అయితే వాటి ద్వారానే మనల్ని దేవుడు ఘనపరుస్తున్నాడని ఎరుగుటే దేవుని ప్రేమించుట. అటువంటి సమయాల్లో మినిస్ట్రీ అధిపతులైనా ఎవరైనా సరే వారు క్రీస్తునందు సహోదరులే కదా. సహోదరుని కష్టమొస్తే ఆదరించి ఆదుకోని వారెవరైనా సహోదరులెలా అవగలరు? ఆలోచించండి! కంటికి కనబడే సహోదరునికి కష్టమొస్తే ఆదుకోక వెళ్ళి చలికాచుకొనుడి, తృప్తి పొందుడని చెప్పిన యెడల ఏమి ప్రయోజనమని లేఖనం చెబుతుంది. అలాగన్నవారెవరైనా లేఖనానికి వ్యతిరేకులే. ఆవిధంగా వారందరూ దేవునికి (వాక్యానికి) వ్యతిరేకులేనని గ్రహించుకోవాలి. కలిగియున్నవారెవరైనా సాటి సహోదరుడు లేమితో వస్తే ఆదరించుట లేఖనానుకూలం. లేమితో ఉన్నవారిని తాము ఆదరించగలరనే నమ్మకంతోనే దేవుడే ఒకవేల వారిని తమ యొద్దకు పంపారేమోననే ఒక మంచి ఆలోచన వారికి రానందుకు చింతించాలి. వారు మంచి నాయకులైతే... అందరి యెడల సమాన ఆదరణ కలిగి ఉండాలని తమను దేవుడే నియమించారని గ్రహించుకోగలరన్నది లేఖన పండితుల మాట. ఆ విషయం లేఖనానుకూలమా కాదాయని మీరు ఆలోచించండి.

## టిప్స్

❍ నేలను తుడిచే ముందు ఆ నీటిలో కొద్దిగా ఉప్పును కూడా చేర్చి తుడిస్తే నేల మీద పడిన మరకలు తొలగి క్లీన్‌గా కనిపిస్తుంది.

❍ బట్టల మీద పడిన పండ్ల రసాల మరకలను సోడాలో ముంచిన గుడ్డతో శుభ్రం చేస్తే సరిపోతుంది.

❍ బట్టల పైన హెన్నా మరకలు పడితే వాటిని గోరువెచ్చని పాలతో కొద్దిసేపు నానతిబెట్టి ఆ తరువాత సబ్బుతో ఉతికితే మరకలు పోతాయి

❍ గిన్నెలపై వదలని మరకలు ఉంటే తోమడానికి ముందుగా కొద్దిసేపు బ్లీచింగ్ పౌడరు వేసిన నీటిలో నానబెట్టి, ఆ తరువాత సబ్బుతో కడిగితే పూర్తిగా పోతాయి.

❍ ఉపయోగించిన మస్కిటో మాట్‌లను బ్లాటింగ్ పేపర్‌గా వినియోగించుకోవచ్చు.

❍ వెనిగర్‌ను ఉపయోగించి గ్లాస్‌వేర్‌ను శుభ్రం చేసే గాజుసామాను తళతళలాడుతూ కనిపిస్తాయి.

❍ ఫ్లాస్క్ శుభ్రంగా, ఎటువంటి మరకలు లేకుండా ఉండాలంటే కొద్దిగా వేడినీటిలో వెనిగర్‌తో పాటు కోడిగుడ్డు పెంకులను వేసి ఉంచి ఆ తరువాత శుభ్రం చేస్తే సరిపోతుంది.

❍ బట్టలపైన వదలని మట్టి మరకలు ఉంటే ఆ ప్రదేశంలో బండాళాదుంపతో బాగా రుద్ది ఆ తరువాత ఉతికితే మరకలు పోతాయి.

## పేర్లలో ఇంతుందా!

❁ హాలెండ్ మరో పేరు నెదర్‌ల్యాండ్. 'నెదర్' అంటే పల్లం అని అర్థం. అక్కడి భూమి సముద్రమట్టం కంటే పల్లంగా ఉన్న కారణంగా ఈ పేరు వచ్చింది.
❁ టాస్మనాయిడ్స్ అనే పేరుగల ఆదిమజాతులు ఉన్న కారణంగా 'టాస్మేనియా' దేశానికి ఆ పేరు వచ్చింది.
❁ 'ఆస్ట్రలాయిడ్స్' అనే ఆదిమజాతి వారి కారణంగా 'ఆస్ట్రేలియా'కు ఆపేరు వచ్చింది.
❁ ఫ్రాంకిష్ జాతి కారణంగా 'ఫ్రాన్స్' అనే పేరు వచ్చింది.
❁ 'ఆంగ్లిస్' అనే జాతి కారణంగా 'ఆంగ్‌లాండ్ అనే పేరు వచ్చింది. అదే ఆ తరువాత ఇంగ్లాండ్ అయింది.

## కొంచెం కొత్తగా.....


✣ చీమలు అస్సలు నిద్రపోవు.
✣ప్రపంచంలోనే అతి పెద్ద బొద్దింక పొడవు 3.81 అంగుళాలు.

ప్రపంచంలో మొత్తం 701 జాతుల కుక్కలున్నాయి.



✣ ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా 'మహమ్మద్' అనే పేరున్న వాళ్లు కనిపిస్తారు.
✣ ప్రపంచంలో సగంమంది తమ జీవితంలో ఒక్కసారైనా ఫోన్ పట్టుకోలేదు. ఫోన్‌కాల్ అందుకోలేదు!
✣ ఎనిమిదో హెన్రీ రాజుకు పక్కన గొడ్డలి ఉంటే తప్ప నిద్రపట్టేది కాదట.
✣ అడాల్ఫ్ హిట్లర్ శాకాహారి.
✣ మధ్య ఆఫ్రికాలో పెరిగే రఫియాపామ్ చెట్టు ఆకులు 82.5 అడుగుల పొడవుంటాయి. ఆకులన్నింట్లో ఇవే పొడవైన ఆకులు.

## మానవ శరీర విశేషాలు మీ కోసం..




✣ గుండె రోజుకు 1,03,689 సార్లు కొట్టుకుంటుంది.
✣ ఊపిరితిత్తులు రోజుకు 23,045 సార్లు సంకోచ వ్యాకోచాలు జరుపుతాయి.
✣ రక్తం నరాల్లో రోజుకు 16,80,000 మైళ్లు ప్రయాణిస్తుంది.
✣ గోర్లు రోజుకు 0.00007 అంగుళాల పొడవు పెరుగుతాయి.
✣ జుట్టు రోజుకు 0.01715 అంగుళాల పొడవు పెరుగుతుంది.
✣ రోజుకు 438 ఘనపుటడుగుల గాలిని శ్వాసిస్తాము.
✣ రోజుకు సుమారు 750 మి.లీ. చెమట శరీరం నుండి బయటకొస్తుంది.

## మాస్టర్స్ కాలేజ్ ఆఫ్ థియోలజీ (యం.సి.టీ)

విశాఖపట్టణం

(సిరంపూర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాల)

యువతకు వాక్య పరిచర్య పరిజ్ఞానాన్ని అందించి, పరిశుద్ధ బైబిలు గ్రంథమును క్రమ పద్ధతిలో బోధించగల సామర్థ్యాన్ని పెంపొందించుటకు బలమైన సేవకులైన నాయకులుగా మరియు సువార్త - సంఘ పరిచర్యలకు పనికొచ్చురీతిలో తర్ఫీదు నొందుటకు పిలువబడిన యువకులు, యువతుల నుండి క్రింది తరగతుల ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరుచున్నాము.

ENGLISH MEDIUM COURSES OFFERED

| | | |
|---|---|---|
| ఇంటిగ్రేటెడ్ బి.డి Integrated B.D. | ఇంటర్ పాసయిన వారికి Inter Pass | ఐదు సం॥ల కోర్సు సిరంపూర్ డిగ్రీ (Serampore Degree) |
| బ్యాచులర్ ఆఫ్ థియోలజీ B.Th. | ఇంటర్ పాసయిన వారికి Inter Pass | నాల్గు సంవత్సరాలు, యం.సి.టి. డిగ్రీ (College Degree) |
| సి.టి.హెచ్. / డిప్లొమా C.Th/Diploma | పదవ తరగతి పాసయిన వారికి X Pass | రెండు సంవత్సరాలు. యం.సి.టి. డిగ్రీ (College Degree) |

ప్రత్యేకతలు :

❑ విశాలమైన తరగతి గదులు - సువిశాలమైన ఆవరణం - ఆధునిక వసతులు గల భవంతులు
❑ ఆధ్యాత్మిక పరిణితికి అహర్నిశలు పరిశ్రమించే ఉన్నత విద్యావంతులైన అధ్యాపక బృందం
❑ వేలాది గ్రంథాలతో కూడిన ఆధునిక వసతులు గల గ్రంథాలయం - అధునాతన కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం
❑ సాధనతో పాటు అభ్యాసన

అప్లికేషన్ మరియు వివరములకు వెంటనే రూ. 75/- యం.ఒ.చేయండి

డైరెక్టర్ (లేదా) ప్రిన్సిపాల్

మాస్టర్స్ కాలేజ్ ఆఫ్ థియోలజీ

ఫ్లాట్ నెం. 5-7, కొమ్మాది రోడ్, మధురవాడ

విశాఖపట్నం - 530 041

ఫోన్ : 0981-2739803, 2526342


ఇ-మెయిల్ : mctvizag@sify.com

క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు ☞ చందాలు పంపి పొందండి! ప్రోత్సహించడండి

RNI APTEL/2006/17980



# బ్రదర్ అనిల్‌కుమార్ అరెస్టు; బెయిల్‌పై విడుదల!



విశాఖపట్నం పాస్టర్ల సహవాసంలో ప్రసంగిస్తున్న బ్రదర్ ఎం. అనిల్ కుమార్

సువార్తికులైన బ్రదర్ ఎం. అనిల్‌కుమార్ ఎలక్షను సందర్భంగా పాస్టర్ల సహవాసాల్లో కాంగ్రెస్‌ను బలపరుస్తున్నారని వినికిడి. అదే ఒరవడిలో సాగే సహవాస నిర్వహణల్లో పాస్టర్లు లాడ్జిలో డబ్బుతో దొరికారని, అందులో బ్రదర్ ఎం. అనిల్‌కుమార్ హస్తముందని అభియోగం. పాస్టర్లు ముందే అరెస్టు అయ్యారు. బ్రదర్ ఎం. అనిల్‌కుమార్ అరెస్టు అయిన తరువాత బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ విషయమై రాబోవు రోజులు ఎలా ఉంటాయో అని క్రైస్తవులెందరో ఆందోళన చెందుతున్నారు. సువార్తకు ఆటంకాలు ఇంకెన్ని విధాలా వస్తాయోనన్న భయమే చాలా మందిలో కన్పడుతుంది. సేవకులు రాజకాయాల జోలికెళ్ళకుండుటే మేలన్న మాట ప్రతీచోట విన్పడుతుంది. ఇప్పటికే డా.కె.ఎ.పాల్ వల్ల క్రైస్తవలోకం సగం గలిబిలిలో ఉంటే దీని వల్ల ముందు ముందు ఇంకెలా ఉంటుందోనన్న చర్చలే అధికంగా జరుగుతున్నాయి. విశాఖ సహవాసంలో కూడా బ్రదర్ ఎం. అనిల్‌కుమార్ రాజకీయాలను జొప్పించారని చెప్పుకుంటున్నారు. తదనుగుణంగానే వేదికపై ఆసీనులైన పెద్దలనుకునేవారందరూ చివర్లో అలాంటి సంకేతాలే కాపర్లకు పంపిచారని వినికిడి. దేవుని వాక్యం బోధించేటప్పుడు లోకవార్తలు రాకుండుట మంచిదని అనేకమంది కాపర్లు ఆనాడే ఖండిస్తూ చర్చించుకొన్నారు. రాబోవు రోజులైన ప్రభువును గూర్చిన వార్త అందరికీ ఆమోదయోగ్యంగా ఎల్లప్పుడు సాగాలని ప్రార్థిస్తామని చెప్పిన కొందరు పాస్టర్ల మాటలకు అనేకులు ఆనందంతో స్పందించారు. కార్యక్రమాన్ని ఆద్యంతం ఒక క్రమంగా నడిపేందుకు కృషి చేసిన రెవ. డా. ఎం.ఎ.పాల్, రెవ.విన్సెంట్ జకర్యా మరియు సెంట్రల్ కమిటీ సభ్యులు ఎంతైనా అభినందనీయులని కూడిన కాపర్లనేకులు చెప్పుకున్నారు.



బ్రదర్ ఎం. అనిల్‌కుమార్ కోసం ప్రార్థిస్తున్న ప్రముఖ క్రైస్తవనాయకులు రెవ. డా. ఎం. దేవదాస్, రెవ. డా. కె.ఆర్.సింగ్ తదితరులు

హాజరైన పాస్టర్లు ⇩



ఎలక్షన్ల అనంతరం ప్రభువు సువార్త ఘనంగా జరగాలి.అందుకు ఎట్టి ఆటంకము కలిగించనటువంటి ప్రభుత్వాన్ని, నాయకులను దేవుడు దయచేయాలి. అలా అందరూ ప్రార్థించాలని నాటి కూటమిలో అనేకక్రైస్తవుల కోరిక.

**లోకోక్తులు**

❁ మనం చేయు తప్పులను వేరెవరో కాక మనకైమనం సరిచేసుకొనుటకు ప్రయత్నించుట మేలు

❁ ఇతరులు సంతోషంగా ఉండాలని నీవు కోరుకుంటే దయతో మెలగడం నేర్చుకో. నీవు సంతోషంగా ఉండాలని కోరుకున్నా అంతే దయగా ఉండడం నేర్చుకో -దలైలామా

# కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్న అనకాపల్లి క్రైస్తవులు?!

*అనకాపల్లి :* క్రైస్తవ సోదరుల్లో అనేకులు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేస్తున్నారు! అందుకు వారు అనేక కారణాలు చెబుతున్నారు! కాంగ్రెస్ గెలిస్తే మైనారిటీలకు మేలని విశ్లేషణలిస్తున్నారు. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అందరికి ఉపయోగపడే కార్యక్రమాలెన్నో చేసిందని వారు చెబుతున్నారు. ప్రతి మండలంలోను కాపర్లందరూ కూడి తమ ఐక్యతను కనబరుస్తూ కాంగ్రెస్ నాయకులకు మేం మీ వెంటేనన్న భరోసా ఇస్తున్నారు. అనకాపల్లి పరిసర ప్రాంతీయులను, మండలాల్లోనున్న వారందరిని సమీకరిస్తూ బలపరుస్తూ ఒకే తాటిపైకి తెచ్చుటకు ఆ ప్రాంతవాసియైన ఒక సహోదరుడు చేస్తున్న ఎనలేని కృషే కారణమని వారంటున్నారు.ఆయన మరియు వారి సహవాసులు ఎందరికో చేస్తున్న మేలులే దీనంతటికి కారణమని పాస్టర్లు, విశ్వాసులు చెప్తున్నారట! చూడాలిమరి... వీరి ప్రయత్నాలెంతవరకూ సఫలీకృతమౌతాయోనన్నది రాబోవు రోజులే తేలుస్తాయి. వారి ప్రార్థనలు సఫలీకృతమవాలని ఆకాంక్షించువారెందరో....



కొణతాల రామకృష్ణకు ఆశీస్సులు అందజేస్తున్న కాపర్లు మరియు కె. సుబ్బారెడ్డి తదితరులు






*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*